దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

- ప్రచార వారోత్సవాల్లో రెవెన్యూ మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-అరసవల్లి: జిల్లాలోని ప్రముఖ దేవాలయాల్లో ధర్మ ప్రచార వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన అరసవల్లిలో ఇవి శాస్త్రోక్తంగా ఆరంభం అయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. వారం రోజుల పాటు ధర్మ ప్రచార ఉత్సవాలు జరపాలి అని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో ఉండే అని దేవాలయాల్లో ధర్మ ప్రచార వారోత్సవాలు పెద్ద యెత్తున జరపాలని రూపకల్పన చేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు జరగడం చాలా అవసరం. సంస్కృతి పరిరక్షణకు ఎంతో అవసరం. వీటిలో పెద్ద ఎత్తున పౌరులు పాల్గొనాలి. ప్రతి రోజూ దైవ సంబంధిత కార్యక్రమాలు జరుగుతాయి. అలానే స్థానిక కళాకారులకు ప్రోత్సాహం కూడా వీటి ద్వారా దక్కనుంది. కనుక వీటిని వినియోగించుకుని ధర్మ ప్రచారానికి ఆలయాలు ప్రాధాన్యం ఇవ్వాలి. జిల్లాలో ఉండే అని దేవస్థానాలకి నా సహకారం ఉంటుంది. అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు. ఈవో హరి సూర్య ప్రకాష్, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ, పాలక మండలి సభ్యులు మండవిల్లి రవి, లుకలాపు గోవింద రావు, దుక్క గన్ని రాజు, జలగడుగుల శ్రీనివాస్, మైలపల్లి లక్ష్మి, ద్వారపు అనురాధ, జోగి మల్లేమ్మ, నేమలిపురి కోటేశ్వర చౌదరి, కొంచాడ సోమేశ్వర రావు, వభ లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష... పల్లెలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని చిగురు వలస గ్రామంలో బుధవారం వైసీపీ మండల అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కో ఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పల్లె ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. పల్లెల్లో వ్యవసాయ పనుల్లో బిజీగా ఉండే వ్యవసాయ రైతు, రైతు కూలీలు, అనారోగ్యం పాలైనప్పటికీ పట్టణానికి వెళ్లేందుకు సమయం సరిపోక, వ్యవసాయ పనుల్లోనే కాలం గడుపుతున్న వ్యవసాయ కార్మికులకు, తమ వద్దకే వచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వారి ఆరోగ్యాన్ని చక్కదిద్దడం అభినందనీయమని. ఇటువంటి కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి మాత్రమే చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో 356 సాధరణ ఓపిలు రాగా, 700 పైగా వివద టెస్టులు నిర్వహించారు, 55 కంటి ఓపి లు వచ్చాయని డాక్టర్ ఎండ భవ్య శ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి. సింహాచలం సరుబుజ్జిలి పి హెచ్ సి డాక్టర్ సంతోష్, సి.హెచ్.ఓ డి. మోహన్ రావు, స్పెషలిస్ట్ డాక్టర్స్, హెల్త్ సూపర్వైజర్స్, ఎం.ఎల్.హెచ్.పి, ఆశ కార్యకర్తలు, వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొర్రి గోపికి హరివిల్లు కవి విశారద పురస్కారం

విశాలాంధ్ర-కవిటి : చిట్టిచిట్టి కవితలతో ఎనిమిది వందల హరివిల్లు కవితలు పూర్తిచేసిన మొర్రి గోపికి భద్రాద్రి సాహితి వేదిక,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హరివిల్లు కవి విశారద పురస్కారం అందజేసినట్లు గోపి తెలిపారు. ఈ సందర్భంగా మరి గోపికి భద్రాద్రి సాహితీ వేదిక అధ్యక్షులు సీర హరిప్రసాద్ కార్యదర్శి చిట్టి మధు,హరివిల్లు ప్రక్రియ రూపకర్త మామిడి రమేష్ అభినందనలు తెలియజేశారు. అలతి పదాలతో అద్భుతమైన భావాలు పలికిస్తూ తెలుగు సాహితీ సేవలో నిరంతర ప్రయాణం చేస్తున్న కవిటి మండల ఉపాధ్యాయుడు మొర్రి గోపి కి పురస్కారం లభించడం పట్ల మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి,కవిటిమేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఉషోదయ యువజన సంఘ ప్రతినిధులు పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధు, ఆరంగి త్రివిక్రమరావు, తమరాల జయరాం, పొల్లయి లక్ష్మణమూర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాల పేట ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, మండల ఉపాధ్యాయులు బల్లెడ లక్ష్మణమూర్తి,కొత్తపల్లి రంగారావు, త్రిలోచనబిసాయి,పండి కృష్ణారావు, శమళ్ళ రాజబాబు, బల్ల ధర్మారావు, శ్రీరామ్ మూర్తి బిసాయి అభినందనలు తెలియజేశారు.

విస్తరణ పనుల్లో జాప్యం వహిస్తే చర్యలు : మున్సిపల్ ఈఈ

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ విస్తరణ పనుల్లో ఎందుకు జాప్యం వహిస్తున్నారని, త్వరితగతిన పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని శ్రీకాకుళం మున్సిపాల్ ఈ.ఈ సుగుణకరరావు మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ విస్తరణ పనులు, కిడ్నీ ఆసుపత్రి ఇంజనీరింగ్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలు, రోడ్లపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌పార్మరులు తక్షణమే పక్కకు మార్చాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న విద్యుత్ వైరింగ్ పనులు పూర్తి చేయాలని, అరకొరగా ఉన్న కాలువ పనులు, కాలువపై పలకలు నిర్మానం పూర్తి చేయాలని, తారురోడ్డు నిర్మానంను ముందు రోడ్డుకు ఇరువైపులా బెర్మల్ గ్రావెల్ లేయర్లు పనులు త్వరగా పూర్తి చేస్తే తారురోడ్డు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కాశీబుగ్గ మూడురోడ్ల జంక్షన్ వద్ద కాలువ పనులు చేపట్టేందుకు ఆర్అండ్‌బి అధికారులతో చర్చించి కాలువ జాయింట్ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. కిడ్నీ ఆసుపత్రి పనులు ఎంత వరకు వచ్చాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ ఆసుపత్రి పనులు పరిశీలన చేసేందుకు ప్రతి మంగళవారం రావడం జరుగుతుందని, అధికారులు నిర్మాణం పనుల్లో జాప్యం వహిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, డి.ఈ.ఈ జి.సునీల్‌కుమార్, ఎ.ఈ అవినాష్‌లు పాల్గొన్నారు.

లలిత హోండా షోరూం ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభం

విశాలాంధ్ర-పాతపట్నం : శ్రీకాకుళం జిల్లాలోని ప్రముఖ హెూండా ద్విచక్ర వాహన డీలర్ లలిత హెూండా వారు పాతపట్నం మండల కేంద్రంలో జగజ్జనని థియేటర్ దగ్గరలో నూతన షో రూంను స్థానిక శాసన సభ్యురాలు రెడ్డి శాంతిచే ప్రారంభించారు. ఆమె చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు సేల్స్, సర్వీస్ ప్రారంభించారు. ఆనంతరం నూతనంగా వాహనములు కొనుగోలు చేసిన ప్రథమ, ద్వితీయ కొనుగోలు దారులకు వాహన తాళాలు అందచేశారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం పాతపట్నంలో షోరూం పెట్టి చాలామందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు ఈ నెలలో రానున్న దసరాని పరిస్కరించుకుని వారిచ్చే ఆఫర్స్ తో పాతపట్నం పరిసర ప్రాంత ప్రజలు నూతన వాహనాలు కొనుగోలు చెయ్యాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో లలిత హెూండా డైరెక్టర్ ఆకుల కృష్ణరావు, మేనేజింగ్ డైరెక్టర్ ఆకుల ప్రదీప్‌తో పాటు ఎఎంసి ఛైర్మన్ కోండాల అర్జున రావు వైఎస్సార్సీపీ పాతపట్నం మండల ప్రెసిడెంట్ సవిరిగాన ప్రదీప్, సిఎచ్ సి డైరెక్టర్ మజ్జి వరదరాజు, నీలమణి దుర్గ ఆలయ పాలకమండలి సభ్యులు అడ్డ నేతాజీ సవిరిగాన కృష్ణారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం

విశాలాంధ్ర-కవిటి: ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని స్థానిక సంస్థల శాసన మండల సభ్యులు నర్తు రామారావు, ఇచ్చాపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని కవిటి సచివాలయం-2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ సాయిరాజ్, ఎమ్మెల్సీ రామారావు ప్రారంభించి అక్కడి రోగులతో మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్షను ఐదు అంచెలుగా నిర్వహిస్తున్నామని దీనిని అంతా వినియోగించు కోవాలని పిలుపు ఇచ్చారు. విద్య, వైద్యం ప్రథమ ప్రాధాన్యాలుగా తమ ప్రభుత్వం ఎంచుకుని పనిచేస్తున్నదని, ఈ రెండు రంగాలకూ అధికంగా నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు.తద్వారా ఆయా రంగాల్లో మంచి ఫలితాలు పొందగలిగామని తెలిపారు.పాలనలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవాలని వారు తెలిపారు. అనంతరం అంగన్వాడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ స్టాల్స్ను పరిశీలించారు.గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారకిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి,మండల పార్టీ అధ్యక్షుడు కడియాల ప్రకాష్,రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర రెడ్డి,సీడప్ చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి,కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు,నర్తు నరేంద్ర,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,మండల జెసిఎస్ ఇంచార్జ్ జల్లు యుగంధర్, పూడి నీలాచలం, దూద్ధి ధర్మారావు, ఎం శంకర్, పిన్నింటి జయరాజ్, మండల అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

అప్రజాస్వామిక ఎన్ఐఏ దాడులను వ్యతిరేకించండి

పలు ప్రజా సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-పలాస : రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అప్రజాస్వామిక ఎన్ఐఏ దాడులను వ్యతిరేకించాలని వివిధ ప్రజా సంఘాలు వామపక్ష పార్టీలు మహిళా సంఘాలు ప్రజాస్వామ్యవాదులు కోరారు. అక్టోబర్ రెండవ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ అక్రమ సోదాలను ముక్తకంఠంతో ఖండించారు. బుధవారం పలాస మండలం బొడ్డపాడు అమర వీరుల స్మారక మందిరంలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి ధానేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దానేష్ మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాలను ప్రశ్నించినందుకే ఇట్లాంటి దాడులు జరుగుతున్నాయని వీటిని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు. దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు లక్ష్మణరావు,సాలిన వీరాస్వామి మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో పిడిఎం నాయకులను నోటీసులు ఇవ్వటం సోదాలు చేయటం అప్రజాస్వామిక చర్యగా అభిప్రాయపడ్డారు. ప్రజా కళామండలి రాష్ట్ర సహాయక అధ్యక్షుడు నీలకంఠు పాట రూపంలో అప్రజాస్వామ్యాన్ని ఎండగట్టారు అమరుల బంధుమిత్రుల రాష్ట్ర కమిటీ సభ్యులు కోదండరావు, తామాడ త్రిలోచనారావులు మాట్లాడుతూ ఏబీఎన్ఎస్ సభ్యుల ఇళ్లల్లో తనిఖీలు చేసి భయభ్రాంతులను చేయటం చుట్టుపక్కల ప్రజలను కూడా ఇబ్బంది చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. దాసరి శ్రీరాములు మాట్లాడుతూ ఇలాంటి నిర్బంధాలు ఎమర్జెన్సీ కాలంలో కూడా లేవని ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదని ఈ చర్యలను ఖండించాలని కోరారు. అలాగే ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా బాధ్యులు పోతనపల్లి కుసుమ ఉత్తరాంధ్ర మహిళా సంఘం బాధ్యులు పోతనపల్లి అరుణలు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను హత్యలను ప్రశ్నిస్తుంటే మహిళా సంఘం నాయకులను అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి చైతన్య మహిళా మండలి సభ్యుల ఇళ్లల్లో సోదాలు చేయటాన్ని ఖండించారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫాసిజాన్ని అమలు చేస్తున్నారని అందులో భాగంగానే హక్కుల సంఘాల నాయకులను అక్రమ పద్ధతుల్లో సోదాలు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అభిప్రాయపడ్డారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బాలకృష్ణ ప్రగతిశీల కార్మిక సమైక్య నాయకులు మద్దిల ధర్మారావు మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం మాట్లాడే నాయకులను ఉపా లాంటి చట్టాలు పెట్టి హక్కులను హరించటం న్యాయం కాదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగ పరిధిలో పనిచేస్తున్న టువంటి ప్రజా సంఘాల నాయకుల పైన దాడులను అక్రమ అరెస్టులను ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో పౌర హక్కుల నాయకులు పిండి వెంకట్రావు సోమనాథ్ వైకుంఠరావు పూర్ణచంద్రరావు ఢిల్లీ రావు, పిడిఎం బుడత బాలరాజు లక్ష్మణ్ భీమారావు, చిరంజీవి గంగయ్య,బొడ్డు సింహాద్రి, రాజాం గుణవంతు ,రామారావు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యత : మంత్రి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : ఆరోగ్యానికి వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ఆరోగ్యశ్రీ పరిధిలో కొత్త రోగాలను చేర్చడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోనికి రాని మరికొన్ని కేసులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారుడికి హార్ధిక చేయూత నివ్వడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అని పశువర్ధక శాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు పోతనపల్లి వీధికి చెందిన జర్నలిస్ట్ బాడ నటరాజ్ కు రూ.5 లక్షల 40 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆయన తన నివాస గృహంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఏ రంగంలో రాణించాలన్న ఆరోగ్యమే కీలకమని అటువంటి ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించి కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుడు నటరాజ్ మాట్లాడుతూ పలాసలో వివిధ పత్రికల్లో గతంలో జర్నలిస్టుగా పనిచేశానని ప్రస్తుతం గత పదేళ్లగా విశాఖలో జిల్లా విలేఖరిగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత రెండేళ్లగా తుంటే సమస్యతో బాధపడుతూ 18 నెలలుగా మంచానికే పరిమిత మయ్యానున్నారు. కొద్ది నెలల క్రితం హైదరాబాదులోని సన్ షైన్ ఆసుపత్రిలో డాక్టర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో తన రెండు తుంటేలను మార్పిడి చేయడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్ ఖరీదుతో కూడుకున్నది అయినందున నేను మంత్రి డా. అప్పలరాజు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయడంతో ఈ నిధులు మంజూరయ్యాయి. ప్రభుత్వం తరఫున తనకు సహాయం చేసిన మంత్రి అప్పలరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారునీ భార్య బి పావని, తహశీల్దార్ మధుసూధన్, వైస్ చైర్మన్ మీసాల సురేష్, మాజీ కౌన్సిలర్ రొనంకి శాంతికుమారి, జర్నలిస్ట్‌లు అంది రామకృష్ణ, ఎన్ అశోక్, నల్ల నారాయణ, గోరు భాస్కరరావు, బందాపు తిరుమలలు పాల్గొన్నారు.

మశానపుట్టి భూములు కబ్జా చేస్తే ఊరుకోం...

సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-ఆమదాలవలస: గిరిజన భూములను మశానపుట్టి గ్రామ పరిధిలోని గిరిజన భూములను కబ్జా చేసేందుక స్థానిక అధికార పార్టీ నాయకుడు ప్రయత్నిస్తున్నాడని, గిరిజన భూములను సెంటు భూమి కోల్పోయిన పోరాటం చేసి గిరిజనులకు అందిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి అన్నారు. బుధవారం బూర్జ మండలంలోని ఆక్రమణలకు గురైన గిరిజన భూములను పరిశీలించారు. ఏళ్ల తరబడి గిరిజనులు ఆలీవ్, జీడి పంటలు వేసుకొని సాగుచేస్తుంటే పెత్తందారు తప్పుడు సర్వే నెంబర్లతో కాజేసేందుకు యత్నస్తున్నారని దీన్ని సీపీఐ పార్టీ ఖండిస్తుందన్నారు. గిరిజనులకు చెందిన భూములను ఏఒక్కరూ ఆక్రమించేందుకు యత్నించినా పార్టీ తరుపున పోరాడుతామని వివరించారు. ఈ విషయమై స్థానిక తహశీల్దార్‌కు వివరించగా సానుకూలంగా స్పందించారని, గిరిజన భూములను ఎట్టిపరిస్థితుల్లో ఆక్రమణదారులకు అందించబోమని తహశీల్దార్ తెలిపారు. తప్పుడు సర్వేనెంబర్ల తో కబ్జా చేసిన గిరిజనుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వినియోగించ నున్నారని దీన్ని ఎట్టిపరిస్థితుల్లో ను సీపీఐ పార్టీ అడ్డుకుంటుందని అన్నారు. వీరికి సంఘీభావం తెలిపిన వారిలో నిమ్మక రామారావు, నిమ్మక అప్పారావు, కుండంగి భాస్కరరావు, ఆరిక గోవిందరావు, నిమ్మక పెద్ద అప్పారావు, పాలక రాజారావు, పాలక పెద్ద లక్ష్మము, నిమ్మక మోహన్, నిమ్మక అప్పలసూరి, నిమ్మక రాము, ఆరిక జట్లయ్య, ఆరిక సత్యం, ఆరిక రవి, పాలక శ్రీరాములు, కొండగొర్రి సూర్యనారాయణ, కొండగొర్రి వెంకటేష్, నిమ్మక ఎండయ్య, నిమ్మక చిరంజీవి, కొండగొర్రి చిరంజీవి తదితరులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

జనసేన నాయకులు తిరుపతి గౌడ

విశాలాంధ్ర-మందస: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఇంత వరకు ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వెయ్యకపోవడం చాలా బాధాకరమని జనసేన నాయకులు తిరుపతి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మందసలో విలేకరులతో మాట్లాడుతూ ఎంతో మంది నిరుద్యోగులు జనవరి వస్తుందంటే ఈసారైనా టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ వస్తుందని ఎదురుచూసే వారి ఆశలు అడియాసలు అవుతూనే ఉన్నాయని, నాడు నేడు అనే కార్యక్రమంతో స్కూల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించిన కూడా సరిపడే ఉపాధ్యా యులు లేక ఆంధ్రప్రదేశ్ లోని చాలా గవర్నమెంట్ స్కూల్లో పిల్లలు ప్రైవేట్ స్కూల్‌కి తరలిపోతున్నారన్నారు. ప్రతియేటా గవర్నమెంట్ స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, దానికి కారణంగా ఇప్పటికే చాలా వరకు గవర్నమెంట్ స్కూల్స్ మూసివేయడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ స్కూల్లో చదివే స్తోమత లేని పేద కటుంబాల పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్‌కి పంపిద్దాం అనుకున్నా తల్లిదండ్రులు వారి పిల్లల్ని మూడు నాలుగు కిలోమీటర్లు దూరంలో ఉన్న స్కూల్ పంపించాల్సి వస్తుందని స్కూలు లోను మౌలిక సదుపాయాలతో పాటు ఉపాధ్యాయులు కూడా అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు మాని ఉపాధ్యాయుల వెంటనే భర్తీ చేయవలసిందిగా డిమాండ్ చేశారు.

సీపీఐ నాయకులపై బైండోవర్ కేసులంటూ బెదిరించడం అన్యాయం

వామపక్ష నాయకులు ఖండన

విశాలాంధ్ర-టెక్కలి : మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు బాధితులు పక్షాన న్యాయపరమైన సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఐ నాయకులు చాపర వెంకటరమణ, మొజ్జాడ యుగంధర్ రావులపై బైండోవర్ కేసులు చేస్తామన్న వ్యాఖ్యలపై వామపక్షాల నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం వారి సంతకాలతో కూడిన పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పేడాడ పరమేశ్వరరావు, సీపీఐ నాయకులు చాపర సుందర్ లాల్, సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జీరు భీమారావు, సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావులుపై విషయాన్ని ఖండించారు. ఈనెల 6న మూలపేటలో అఖిలపక్ష సమావేశం నిర్వహణకు సిపిఐ పార్టీ ముందుండి ప్రజల పక్షాన సమావేశం నిర్వహించేందుకు సమయత్వం చేస్తున్న తరుణంలో సమావేశం నిర్వహించకూడదని సిపిఐ నాయకులకు పోలీసులు సూచన చేయడం ఎంతవరకు సమంజసం అని వారు పత్రిక ప్రకటనలో తెలిపారు. మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్వాసితులకు నౌపడ ప్రాంతంలో గృహాల నిర్మించేందుకు స్థలం కేటాయించారని, ఆ స్థలము ముంపునకు గురవుతుందని వర్షాకాలం నీరు నిలువ ఉండి పోతుందని అటువంటి స్థలంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇల్లు నిర్మాణం సమంజసం కాదని వారా ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే కొంతమంది రైతులకు పూర్తిగా పిడిఎఫ్ పరిహారం చెల్లించకుండా, వారి పంట పొలాల్లో వేసిన పంటలను ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 6న నిర్వాసితులకు మద్దతుగా జరప తలపెట్టిన వామపక్ష పార్టీల మహా ధర్నా సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

ఎన్ఎంటిఎల్ రూపంలో జిల్లాకు మరో పరిశ్రమ

వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జిల్లాలో మరో పరిశ్రమ ఏర్పాటు కానుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. పారిశ్రామిక వాడ పైడి భీమవరంలో రణస్థలం మండలం నారువ వద్ద 57 ఎకరాలలో నిర్మించనున్నారని వెల్లడించారు. దీనికి సంబంధించి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఉదయం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎన్ఎసిఎల్ వైస్ ప్రెసిడెంట్ కే. శేషగిరి రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమ నిర్మాణంతో ప్రత్యక్షంగా పరోక్షంగా 700 మందికి ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. విశాఖలో గతంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు ఈ పరిశ్రమ ఏర్పాటు కానుందని చెప్పారు. సమావేశంలో పరిశ్రమ ఫౌండేషన్ స్టోన్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం నారువ గ్రామంలో 57 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో నిర్మించనున్న నాగార్జున మల్టీకమ్ లిమిటెడ్ (ఎన్.ఎ.సి.ఎల్)తో ప్రత్యక్షంగా 200 మందికి పరోక్షంగా 500 మందికి ఉపాధి కలగనుందని ఆ సంస్థ డైరెక్టర్ వరదరాజులు ఈసందర్భంగా తాడేపల్లి నుంచి సీఎంతో సమావేశం సందర్భంగా పేర్కొన్నారు. జీవ సంబంధ పదార్థాలతో ఆర్గానిక్ ఎరువులను ఇక్కడ తయారుచేయనున్నామని, అంతర్జాతీయ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో దీన్ని నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. రానున్న ఏడాదిన్నర కాలంలో దీని నిర్మాణం పూర్తిచేస్తామని చెప్పారు. కార్యక్రమం లో జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఉమా మహేశ్వరరావు, నాగార్జున అగ్రికమ్ లిమిటెడ్ ఐఆర్ హెడ్ కె.శ్యామ్ ప్రసాద్, డీజీఎంలు పివిఎస్ఎస్ఎన్. వర్మ, వి.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

పంచపత్ర కషాయం తయారుచేస్తున్న రైతులు

విశాలాంధ్ర-గార: మండలం రామచంద్రపురం గ్రామం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతుల చేత పంచపత్ర కషాయాన్ని తయారుచేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి గణమ్మ మాట్లాడుతూ వరి పంటలో వచ్చే పురుగులు మరియు తెగుళ్ల నియంత్రణకు బ్రహ్మాస్త్రం కషాయాన్ని తయారుచేయించామని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కషాయాలను సులువుగా తయారు చేసుకోవచ్చునని తెలిపారు. క్షేత్రస్థాయిలో మా సిబ్బంది రైతులతో పంటలో వచ్చే పురుగులు, తెగుళ్ల నియంత్రణకు పలు రకాల కషాయాలను తయారుచేస్తున్నరని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది ప్రమీల మరియు రైతులు పాల్గొన్నారు.

బ్రాహ్మణతర్ల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కాశీబుగ్గ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కేంద్రం లో నిర్వహించిన ఆటల పోటీలలో.. వలాస మండలం బ్రాహ్మణతర్లా జడ్పి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు అండర్ -17 విభాగంలో పి. యజ్ఞం ఖోఖో లో, పి. పుష్పావతి టెన్నికాయిడ్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరికి పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు చెల్లూరి పద్మలోచనం శిక్షణ అందించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు కొర్ల వైకుంఠ రావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అవమానించారు.... ప్రోటో కాల్ పాటించలేదు!

ఎంపిడిఓపై పియేసియేస్ చైర్మన్ చింతాడ 'జగనన్నకు చెపుదాం'లో ఫిర్యాదు

విశాలాంధ్ర-కొత్తూరు : ఇటీవల నిర్వహించిన కొత్తూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తనను ఎంపిడిఓ ఆహ్వానించినా, వేదికపైకి పిలువలేదని కొత్తూరు పియేసియేస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ బుధవారం ఇక్కడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చేపుదాం అధికారిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవీన్‌కు ఫిర్యాదు చేశారు. వేదిక పై వైస్ ఎంపీపీ, ప్రత్యేక అహ్వానితులను పిలిచిన ఎంపిడిఓ మండల స్థాయిలో కీలకమైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గానున్న నన్ను ఎంపిడిఓ పావని వేదిక పైకి పిలవలేదు ఇది ముమ్మాటికీ ప్రోటోకాల్ ఉల్లంఘన అని జేసీకి ఇచ్చిన ఫిర్యాదులో చింతాడ ఆరోపించారు. ఈ ఫిర్యాదు పై విచారించి ఎంపిడిఓ పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

గ్రామాభివృద్ధికి కృషి

సర్పంచ్ భద్రాచలం

విశాలాంధ్ర-కవిటి : పంచాయతీలోని అన్ని గ్రామాలు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ దూగాన భద్రాచలం తెలిపారు. ఈమేరకు బుధవారం మండలంలోని దూగానపుట్టుగ గ్రామంలో గ్రామ సర్పంచ్ దూగాన భద్రాచలం అధ్యక్షతన గ్రామ పంచాయతీ సెక్రెటరీ చిన్నారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల అవసరాలు,సమస్యలు గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భద్రాచలం మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని, గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్స్, యువత, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు భరోసా వైఎస్సార్ భీమా - సర్పంచ్

విశాలాంధ్ర-కవిటి: వైయస్సార్ భీమా పథకం నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని సర్పంచ్ పూడి వరప్రసాద్ అన్నారు. ఈ మేరకు మండలంలోని జగతి సచివాలయం పరిధిలోని బడ్డవీధికి చెందిన పోల్లాయి కృష్ణారావు సాధారణ మరణం చెందాడు. మృతుడు వైఎస్ఆర్ బీమా పథకంలో సభ్యుడిగా ఉన్నందువల్ల తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ వరప్రసాద్ చేతుల మీదుగా మృతుడు భార్య పోల్లాయి జయమ్మకి అందజేశారు. మిగిలిన మొత్తం 90 వేల రూపాయలు నామిని ఖాతాలో జమ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ దున్న లోకనాథం, వాలంటీర్ లక్కోజి శాంతి, సచివాలయం కన్వీనర్ పోల్లాయి మన్మధరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బాబుకు తోడుగా పోరాటం

విశాలాంధ్ర -పోలాకి /జలుమూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుకి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అనే నినాదంతో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు నరసన్నపేట పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మాజీ శాసన సభ్యులు - ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి విచ్చేసి సంఘీభావం తెలియజేశారు. ఈయనతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

2024లో చంద్రబాబే ఏపీకి ముఖ్యమంత్రి

శ్రీశైన సంఘ నాయకులు లొట్టి రామారావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జేబుదొంగకంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రమాధమని, జేబుదొంగ కేవలం జేబులు మాత్రమే కాళీ చేస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల జేబులతో పాటు రాష్ట్రంలో సహజ సంపద కూడా కొల్లగొట్టి భవిష్యత్ తరాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ప్రజలు గుర్తించారని 2024లో చంద్రబాబే ఏపీకి ముఖ్యమంత్రియని టీడీపీ సీనియర్ నాయకులు, శ్రీసైన (సెగిడి) మండల శాశ్విత అధ్యక్షుడు నాయకులు లొట్టి రామారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం కార్యాలయం వద్ద బుధవారం టెక్కలి నియోజకవర్గ సెగిడికుల సంఘనాయకులతో కలిసి చేపట్టిన బాబుకు తోడుగా ఒక నియంత్రపై పోరాటానికి మేము సైతం అంటూ సెగిడికుల సంఘనాయకులు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాలు కుదేలవుతుంటే ఆధారాలు లేని స్కామ్ల పేరుతో సీఎం జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. జగన్ నిరంకుశ పాలనను ప్రజలు గమనిస్తున్నారని. 2024ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలే ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టెక్కలి మండల మహిళ అధ్యక్షురాలు మెండ దామయంతి, టీడీపీ నాయకులు సంబాళ్ళ శ్రీనివాస్, గొందు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, బాడాన రవణమ్మ, రెడ్డి అప్పన్న, హనుమంతు అప్పలరాజు, మోది రామచంద్రరావు, టెక్కలి నియోజకవర్గ సెగిడి సభ్యులు లింగుబారి రామప్పడు, గంగిట్ల అప్పన్న, తదితరులు ఉన్నారు.

అందరి సహకారంతో ఉత్సవాలు విజయవంతం కావాలి

టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రజలు అందరి సహకారంతో ఈనెల 17వ తేదీ నుంచి 19వరకు జరిగే కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాలు విజయవంతం కావాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. బుధవారం కొత్తమ్మతల్లి ఉత్సవాల ఏర్పాట్లును, నిర్వాహణ తీరుపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా దువ్వాడ వాణి మాట్లాడుతూ కొత్తమ్మతల్లి దేవత అత్యంత మహిమగల తల్లిగా ఖ్యాతిని పొందిందని, ఆ తల్లి ఆదరణలో ఉత్సవాలు విజయవంత మవుతాయన్న నమ్మకం ఉందన్నారు. ఈ సందర్భంగా టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళితో పోలీసు బంధోబస్తు, పార్కింగ్, తదితర అంశాలు పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. క్యూలైను ఏర్పాటు, సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మౌళిక సదుపాయాలు గూర్చి చర్చించారు. అలాగే వైద్య సౌకర్యాలు గూర్చి వైద్యాధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యంగా జాతర మూడు రోజులు విద్యుత్ సరఫరాపై అ శాఖ అధికారులతో చర్చించారు. అలాగే అఖరి రోజైన గురువారం సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని అలాగే అమ్మవారి జంగిడి వచ్చే సమయంలో ఎటువంటి త్రోక్కిసిలాట లేకుండా ప్రతిష్టమైన బందోబస్తు మధ్య ఆలయానికి జంగిడి తీసుకురావాలని సూచించారు. అంతకు ముందు అమ్మవారిని అమె దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, ఆలయకమిటి చైర్మన్ బోయిన మాధవి, ఆలయకార్యనిర్వాహాణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, వైఎస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణ, అన్నిశాఖల అధికారులు, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు స్థానిక ఎస్సై షేక్‌మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

307 మంది రోగులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పలాస: మండలం చినంచల గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 307 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో న్యూరాలజీ 22, గుండెకు సంబంధించిన వ్యాధులు-4, కళ్లకు సంబంధించిన 6, చర్మవ్యాధులు 2, దంతాలకు సంబంధించిన వ్యాధులు 9, కిడ్నీకి సంబంధించిన వ్యాధితో ఇద్దరు బాధపడుతుండడం గుర్తించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో రమేష్‌నాయుడు, మండల పంచాయితీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, డాక్టర్ శ్రీలేఖ, డాక్టర్ ప్రజ్వాల్, రెంటికోట వైద్యాధికారి ప్రశాంతి, డాక్టర్ సునీల్‌కుమార్, డాక్టర్ అంజలి, సత్యవతి, శ్యామలాదేవి, నిహారిక, భారతి, చిన్నారావు, కామేశ్వరరావు, గోపాలరావులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత : ఎంపీపీ మేనక

విశాలాంధ్ర-హిరమండలం : ప్రజలు ఆరోగ్యం పట్ల సీఎం జగన్మోహన్ రెడ్డి మొట్ట మొదటి ప్రాధాన్యత నిస్తున్నారని ఎంపీపీ తూలుగు మేనక, మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతి రావు మాస్టర్ లు అన్నారు. బుధవారం మండలం లోని పిండ్రు వాడ సచివాలయ అవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను ఎంపీపీ మేనక వారి అనుచరులు తో పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఎంపీపీ మేనక తిరుపతి రావు లు మాట్లాడు చూ ప్రతీ గ్రామాన్ని ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రతీ ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు ఉచిత మందులు అందించడమే ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి ని చేద్దాం అని పిలుపు నిచ్చారు...ఈసందర్భంగా అన్ని రకాల రుగ్మతలకు చెందిన 188 మంది రోగులకు వైద్యులు వైద్య పరిక్ష లు నిర్వహించారు, ఎంపీపీ వెంట వైస్ ఎంపీపీ సవరవైకుంఠ రావు, ఎంపీటీసీ తట్ల శంకర్ రావు, సర్పంచ్ మండ చిన్నమ్మి దండాసి,, గడియాసుదీర్, కరణమ్ రాంబాబు శశి,, చీడివసంత రావు, కె గోవిందా రావు, గొర్లె మోహన్, వై తవిటయ్య, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ఎంపీడీఓ బి శైలజ, తహసీల్దార్ బి మురళి మోహన్, తదితరులు ఉన్నారు.

మాకన్నపురం పంచాయతీలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-సోంపేట : మండలం మాకన్నపురం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జెమ్స్ వైద్యులు సుమారు 95 మంది రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి వారికి అత్యంత ఖరీదైన మందులను ఉచితంగా అందజేశారు. సమాచార హక్కు చట్టం మండల కన్వీనర్ లోకినిండి గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి మద్దు సోమశేఖర్‌యాదవ్, భగవాన్ మహంతి, మాజీ సర్పంచ్ మతకల మోహనరావు, పాత్రఖండ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కీళ్ల రామారావు, గ్రామపెద్దల సహాయ సహకారాలతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన జెమ్స్ వైద్య సిబ్బందికి, గ్రామపెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కే.ఆర్ (కొంచాడ రాజేశ్వరరావు) విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసినమెగా రక్తదాన శిబిరానికి అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని తమ రక్తాన్ని దానం చేశారు. ఈ మేరకు రక్తదాన శిబిరానికి అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని తమ రక్తాన్ని దానం చేశారు. ఈ మేరకు సోంపేట పట్టణంలో కే.ఆర్ విద్యాసంస్థల్లో రోటరీక్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో ఇంటర్నేషనల్ రోటరీ సేవలపై విద్యార్థిగా మీ అభిప్రాయం అన్న అంశంపై ఇదివరకే నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చిన పి.సత్యప్రసాద్, కె.గాయత్రి, పి.నవీనలకు దుద్ది శ్రీనివాసరావు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం విద్యాసంస్థల ప్రాంగణంలో రోటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో 30 మంది కళాశాల అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థులు పాల్గొని రక్తాన్ని దానం చేశారు. 30 యూనిట్ల రక్తాన్ని సోంపేటలో ఉన్న ఉద్దానం బ్లడ్‌బ్యాంకుకు రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు సంబంధిత నిర్వాహకులకు అందజేశారు. మెగా రక్తదాన శిబిరానికి పూర్తిస్థాయిలో సహకరించిన కళాశాల యాజమాన్య సభ్యుడు, కరస్పాండెంట్ కొంచాడ శేషాద్రికి రోటరీ క్లబ్ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసినట్లయితే ఆరోగ్యపరంగా ఎంతో మంచిదని చదువుతో పాటుగా సామాజిక బాధ్యతతో సమాజంలో మెలగడం ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచిస్తూ ముఖ్యంగా విద్యార్థి దశలో కళాశాల ఆవరణలో సోదర భావంతో మెలిగి కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ పి.వి.కృష్ణారావు, కె.రవికుమార్, ఉద్దానం బ్లడ్ బ్యాంక్ సెంటర్ ప్రతినిధి శివకుమార్, రోటరాక్ట్ సభ్యులు, హృదయం ఫౌండేషన్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ బియ్యం ప్యాకెట్లు స్వాధీనం

విశాలాంధ్ర-సోంపేట : పట్టణంలోని పెద్దకోమటివీధిలో సానా మల్లీశ్వరి ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 45 పిడిఎఫ్ బియ్యం ప్యాకెట్లును రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఇచ్ఛాపురం సిఎస్‌డిటి సంతోష్, పలాస సిఎస్‌డిటి రవి, సోంపేట సిఎస్‌డిటి కూర్మారావులు పాల్గొన్నారు.

గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద ఒకరోజు శిక్షణ

విశాలాంధ్ర-సోంపేట : మండలం బారువ రైతు భరోసా కేంద్రంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద వరి విత్తనోత్పత్తి జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సహాయ సంచాలకులు బృందం బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతు స్థాయిలో విత్తనోత్పత్తి మెలకువలు సూచించారు. వరి వెన్ను అంకురం దశ నుంచి కోత దశ లోపల కేలీలుపై దృష్టి పెట్టాలని కనిపించిన వెంటనే ఏరి వేయాలని, అలాగే సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వక్తలు సూచించారు. గత కొన్ని రోజులుగా తెగుళ్లకు అనుకూలమైన వాతావరణం ఉండడం వలన వరిపంటపై సుడిదోమ ఉధృతి పెరుగుదలను బుషాభద్ర గ్రామంలో బృందం పర్యటించి నివారణ చర్యలు సూచించారు. అప్రమత్తతో ఉండాలని సిఫారసు చేసిన మందులనే వాడాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ వెంకటరావు, వ్యవసాయ సహాయ సంచాలకు జగన్మోహనరావు, వ్యవసాయ అధికారి సూర్యకుమారి, మండల వ్యవసాయాధికారి బి.నర్సింహ మూర్తి, బారువ సర్పంచ్ ఎర్ర రజని, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, కర్రి సత్యం, గుర్రాల సత్యం, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌గా మాధురి ఎంపిక

విశాలాంధ్ర-సోంపేట : బుధవారం విడుదలైన గ్రూప్ 4 ఫలితాల్లో విఫర్‌యు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివేకానంద గ్రంథాలయ రీడర్, తెలగవీధికి చెందిన వారణాశి మాధురి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా సెలెక్ట్ అయ్యారు. ఆమెకు విఫర్‌యు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు అభినందనలు తెలిపారు.

200వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం తీమర, తామర గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని రెండు గ్రామాల్లో ప్రతీ ఇంటా తిరుగుతూ జగనన్న ను ఆశీర్వదించండి అంటూతిరిగారు. జగనన్న నవరత్నాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష లో అందరూ పాల్గొనాలని వినియోగించి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్,జె ఎస్ సి కన్వీనర్ ఏనుగు తల సూర్యం, వీవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య,ఎజిపి గేదెల సూర్యం, సర్పంచ్ ఇప్పలి ధనుంజయ, వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్ బాబాను వెంకట అప్పలనాయుడు, ఎం తాతయ్య మాష్టారు,ఎం పి టి సి పడాల విజయం తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వయోవృద్ధులను ఆదుకున్నందుకు హర్షం

విశాలాంధ్ర-పలాస : అరవై ఏళ్ళు దాటిన వయోవృద్ధులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ చార్జీలపై 25 శాతం రాయితీ కల్పించడంతో పాటు బస్సు ముందు భాగం ద్వారం నుండి వరుస మూడు సీట్లు వృద్ధులకు రిజర్వ్ చేస్తూ రోడ్డు రవాణా శాఖ (ఆర్టీసీ) ఉత్తర్వులు జారీ చేయడంపట్ల ఏపీ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ పలాస యూనిట్ ఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్ హర్షం తెలిపారు. బుధవారం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల ఫిర్యాదులు సంరక్షణ వైద్యం పట్ల రాష్ట్ర కౌన్సిల్ తొలి సమావేశం జరపడం, సమస్యలపై 14567 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆధార్ కార్డు సీనియర్ సిటిజన్ కార్డు,పాన్ కార్డు, రేషన్ కార్డు,ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ మొదలగు పత్రాలు చూపించి 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ చార్జీల్లో 25 శాతం రాయితీను పొందవచ్చని కుమార్‌నాయక్ తెలిపారు.

టీడీపీ వినూత్న నిరసన

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటికీ నుంచి వైసీపీ ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తుందని, అక్రమ అరెస్టులు చేస్తూ జైలుకు పంపిస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అన్నారు. బుధవారం కాశీబుగ్గలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా నిరాహార దీక్షలో గౌతు శిరీషాతో పాటు టీడీపీ నాయకులు కళ్లకు గంతలు కట్టి వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పి.వితలరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, అంబటి కృష్ణమూర్తి, మల్లా శ్రీనివాసరావు, సప్ప నవీన్‌లు పాల్గొన్నారు.

పెద్ద లోగుడిలో జగనన్న ఆరోగ్య సంరక్ష

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం పెద్దలోగిడి గ్రామ సచివాలయం పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసన సభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం జగనన్న తపిస్తున్నారని అన్నారు. అత్యంత ఖరీదైన వైద్యం, వైద్య పరీక్షలు ఇంటి వద్దకే అందించే విధానం అద్భుతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపిపి దొర సావిత్రమ్మ, మండల సచివాలయ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, సర్పంచ్ దకర చిన్నారావు, ఎంపీటీసీ దువ్వార జోగారావు,వైసీపీ విభాగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, వైద్యులు డాక్టర్ ఐ శ్రీధర్, డాక్టర్ కె దినేష్, ఎంపీడీవో జయంతి ప్రసాద్, డిటి ప్రసాద్‌రావు, కర్రీ లక్ష్మీనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస

ఆర్.ఆర్.ఆర్ కోచింగ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం స్థానిక సింధూర హాస్పిటల్‌కు ఆనుకొని ఆర్.ఆర్.ఆర్ కోచింగ్ సెంటర్‌ను బుధవారం డైరెక్టర్ నాలి. లక్ష్మణరావు ప్రారంభించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇదొక చక్కటి వేదికగా నిలుస్తోందనటంలో ఎటువంటి సందేహం లేదని, అతి తక్కువ ఫీజులతో నిరుద్యోగ యువతకు ఉద్యోగమే ధ్యేయంగా మా ఉపాధ్యాయులంతా కృషి చేస్తున్నారని, అనుభవజ్ఞులైన సిబ్బందిని నియమించుకున్నామని తెలిపారు. కోచింగ్‌లో భాగంగా ఎస్.ఎస్.సి జీడీ, ఎస్.ఐ, కానిస్టేబుల్, బ్యాంకు, ఎస్.ఎస్.సి సిహెచ్‌ఎస్‌ఎల్, సీజీఎల్, స్టెనోగ్రాఫర్ తదిర కాంపిటేటివ్ కి ఉపయోగపడే కోచింగ్ ను అందిస్తామని, పేద విద్యార్థులకు ఫీజ్‌లో రాయితీ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్.ఆర్.ఆర్ లాజిక్స్ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు సూర్య నారాయణ, విజయకుమార్, రామారావు, విష్ణు, రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

వైఎస్సార్‌సీపీ నాయకులు దువ్వాడ వాణి, పేరాడ తిలక్, కిల్లి కృపారాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్య ఇస్తున్నదని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణిలు అన్నారు. బుధవారం మండలంలో గల శ్రీజగన్నాధపురం పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిభిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలకు కార్పోరేట్ సాయి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమని అన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులను జల్లెడపట్టి వారి ఇష్టం మేరకు పరీక్షలు నిర్వహించి వైద్యం చేయించడం, వైద్య నిపుణులతో ఆరోగ్యం పట్ల సలహాలు, సూచనలు అందించటం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించి వారిని ఆరోగ్య వంతులుగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం వైద్యశిభిరం వద్ద అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శనను వీరు పరిశీలించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు దువ్వాడ హైందవి, నందిగాం ఎంపీపీ నడుమూరు శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హితం కోసం మొక్కలు నాటండి

పలాస ఎంపీడీవో రమేష్ నాయుడు

విశాలాంధ్ర-పలాస: పర్యావరణ హితం కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని పలాస ఎంపిడివో రమేష్ నాయుడు అన్నారు. బుధవారం పలాస మండలం చినంచల సచివాలయ ప్రాంగణంలో సర్పంచ్ కంచరాన సుజాత భాస్కరరావు, గ్రీన్ ఆర్మీ సభ్యులు సంయుక్తంగా మొక్కలు నాటారు ,ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో ' 'మేరాభారత్ మీరామిట్టి' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ చేయాలని కోరారు, సర్పంచ్ సుజాత భాస్కరరావు మాట్లాడుతూ గ్రామాల్లో మొక్కలు నాటడం మరియు పరిసరాలు పరిశుభ్రత ప్రజలందరూ వ్యక్తిగతంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, రెంటి కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి సునీల్ కుమార్ ,డాక్టర్ ప్రశాంతి ,డాక్టర్ అంజలి ,ఈవోపీఆర్డి మెట్ట వైకుంఠ రావు సెక్రటరీ సుధాకర్ ,సచివాలయ సిబ్బంది విజయ్ కుమార్ ,గ్రీన్ ఆర్మీ సభ్యులు బొత్స మధు, ప్రదీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్యసేవలందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మెళియాపుట్టి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటివద్దే ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బృహత్తర పథకాన్ని మనకు అందించారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం మెళియాపుట్టి మండలం మర్రిపాడు-సి గ్రామ సచివాలయం పరిధిలోగల జలకలింగుపురం గ్రామంలోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష- హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యం, వివిధ రకరకాల వ్యాధులతో బాధపడుతున్న వారి ఇంటివద్దకు వైద్యాధికారులు, సిబ్బంది స్వయంగా వెళ్ళి అవసరమైన పరీక్షలను చేసి వ్యాధిని గుర్తించి వైద్యసేవలు అందిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు తదితరులున్నారు.

జగనన్న సురక్షతో ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జగనన్న సురక్ష పథకంతో ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్య రక్ష ఉంటుందని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హెచ్ ఎన్ పేట, పాలనాయుడునాయుడుపేట పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ఉచితంగా వైద్య తనికీలు నిర్వహించి, మందులు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల ఇళ్ల వద్దకే డాక్టర్లు వచ్చి అన్ని రకాల ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం ప్రజల్లో తాను ఒకడిగా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆరోగ్య తనిఖీలు చేయించుకున్నారు. అనంతరం ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేసిన మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య తనిఖీలకు వచ్చిన వృద్ధురాలని ప్రభుత్వం సమకూరుస్తున్న పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, వైకాపా నాయకులు, వైద్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఓ ప్రతిష్టాత్మకం : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఓ ప్రతిష్టాత్మకమని పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు, బుధవారం మండలంలోని పిండ్రువాడ గ్రామ సచివాలయం ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిధి పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడు చూ ప్రతీ ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి నయం అయ్యే వరకు వైద్య శాఖ తోడుగా ఉండాలని ప్రతీ ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవాలని ఉచిత మందులు వైద్య నిపుణులు తో వైద్య పరిక్ష లు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాజకీయ పార్టీలకు అతీతంగా మా వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా సీఎం జగనన్న పనిచేస్తున్నారని ఎమ్మెల్యే శాంతి తెలియజేశారు. జై జగన్.. జై రెడ్డి శాంతమ్మ నాయకత్వం వర్ధిల్లాలని ప్రజలు నాయకులు కార్యకర్తలు జై కొట్టారు. ఈ సందర్భంగా 188 మంది ప్రజలకు వైద్యులు వైద్య పరీక్షలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండల జెసిఎస్ కన్వీనర్ అంధవరం వెంకట్ సురేష్, సర్పంచ్ మండ చిన్నమ్మి దండాసి, గడియా సుధీర్, మీసాల శంకర్‌రావు, మీసాల రామారావు, అల్లు కృష్ణారావు, కరణం శశి రాంబాబు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. అధికారులు తహసీల్దార్ బి మురళి మోహన్, ఎంపీడీఓ బి శైలజ, డిటి బి వెంకట్ రమణ, వైద్యులు చల్ల మౌనిక, ఫరూక్ హుస్సేన్, జేమ్స్ వైద్యులు వై అప్పలకొండ, వర్షరూప, అనిత వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర-సోంపేట : మండలం మామిడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సామాజిక భవన నిర్మాణం, సిసి రోడ్డు నిర్మాణం, స్మశాన వాటికలో మండప నిర్మాణాలకు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు శంకుస్థాపన చేశారు. అనంతరం జగనన్న భూరక్ష శాశ్వత భూమిహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా భూమి కలిగిన ప్రతి ఒక్కరి భూమిని డిజిటల్ సర్వేతో సర్వే జరిపించి శాశ్వత భూహక్కు పత్రాలు భూమి కలిగిన లబ్ధిదారులకు ఇవ్వడం వలన లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు ఎంపీటీసీ సభ్యులు దున్న మాధవరావు, సర్పంచ్ పాతిన శేషగిరిరావు, వైస్ సర్పంచ్ దున్న దుర్యోధన, గోడ తాతారావు, గొరకల లింగరాజు, సాహుకారి జానకిరామయ్య, వజ్జ శంకరరావు, మెట్ట అశోక్, దుమ్ము లక్ష్మణరావు, పాతిన నాని, రామారావు, రుద్రయ్య, మోహనరావు, భీమారావు, దుమ్ము శ్రీను, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారధులు, ముఖ్య నాయకులు, గ్రామపెద్దలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

22వ రోజు టీడీపీ నాయకుల నిరసన

విశాలాంధ్ర-అరసవల్లి: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం నగరంలో గల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట 22వ రోజు సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలో శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పాల్గొన్నారు. ఈ మె తోపాటు నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, పీఎంజె బాబు, ఎస్‌వీరమణమాదిగ, సింతు సుధాకర్, కలగ జగదీష్, కేశవ రాంబాబు, జల్లు రాజీవ్, లొట్టి సూరిబాబు, కవ్వాడి సుశీల తదితర నియోజకవర్గ టీడీపీ నాయకులు, యువత, మహిళలు పెద్దత్తున పాల్గొన్నారు.